క్లుప్తంగా

ఎంపీ విజయసాయిరెడ్డిని కలిసిన జెడ్పీటీసీ మల్లు



ఎంపీ విజయసాయిరెడ్డితో జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి

మర్రిపాడు: కోవూరు నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వేణంబాకం విజయసాయిరెడ్డిని మర్రిపాడు జెడ్పీటీసీ సభ్యుడు మల్లు సుధాకర్‌రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు.

నేడు మండల సమావేశం

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండల సర్వసభ్య సమావేశం బుధవారం 10.30 గంటలకు ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తప్పక పాల్గొనాలని కోరారు.

ఆక్రమణల పరిశీలన



పంట కాలువపై స్లాబు పోసి పిల్లర్లతో నిర్మాణాలు చేపట్టిన ఆక్రమణదారులతో మాట్లాడుతున్న కమిషనర్, తదితరులు

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో కొద్ది రోజులుగా సాగుతున్న ఆక్రమణలు, వాటిలో నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు తన సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు. కొద్ది రోజులుగా పట్టణంలో కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం, చెరువు వద్ద ఖాళీ స్థలాల్లో నిర్మాణాలు చేస్తుండడంతో కొందరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి నోటీసులు ఇచ్చారు. అవి ప్రభుత్వ స్థలాలని బోర్డులు ఏర్పాటు చేశారు. సోమశిల రోడ్డు సెంటర్ నుంచి బీఎస్సార్ సెంటర్ వరకు పలువురు మున్సిపల్ అద్దె గదులకు పక్కా స్లాబులు పోస్తుండడంతో పాటు రోడ్డుపైకి మెట్ల నిర్మాణాలు చేపట్టిన వాటిని పరిశీలించి రెండు రోజుల వ్యవధిలో వాటిని తొలగించాలని కమిషనర్ హెచ్చరించారు. ఆయన వెంట టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

సమష్టిగా పనిచేసి సత్ఫలితాలు సాధించాలి



ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న చెర్లోయడవల్లి సచివాలయం పరిధిలోని నాయకులు

ఆత్మకూరురూరల్: రానున్న ఎన్నికల్లో గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త, నాయకులు సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించేందుకు కృషి చేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లోయడవల్లి, నాగులపాడు, రావులకొల్లు, అప్పారావుపాళెం, కొత్తపాళెం, తదితర గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులతో నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులు సమీక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ



ముళ్లపొదలోకి దూసుకెళ్లిన ఆటో

ఉదయగిరి: పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం సమీపంలో ఆర్టీసీ అద్దె బస్సు, ఆటో ఢీకొంది. అయితే త్రుటిలో ప్రమాదం తప్పిన ఘటన మంగళవారం జరిగింది. పట్టణం నుంచి ఆటోలో పోలయ్య, శివకృష్ణ, గీత ఎస్టీ కాలనీలోని తమ ఇంటికి వెళుతున్నారు. అదే సమయంలో ఉదయగిరి నుంచి కావలి వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు వెనుక వైపు నుంచి ఆటోను ఢీకొంది. ఈ ఘటనకు ఆటోలోని గీతకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఇరువురు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఊరూర ఆటల పండగ



దుత్తలూరు: క్రికెట్ బ్యాట్ పట్టి ఆటలు ప్రారంభిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



వింజమూరులో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభిస్తున్న రాజారెడ్డి



కావలి: వాలీబాల్ క్రీడను సర్వీస్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



బూదవాడలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఫొటోలతో కూడిన టీషర్ట్‌లతో క్రీడాకారులు, నాయకులు

• ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: విద్యార్థులు, యువకుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా వంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని బీచ్‌రోడ్డులో ఉన్న జెడ్పీ హైస్కూల్ మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా ఆటలు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద మెగా టోర్నీ 'ఆడుదాం ఆంధ్రా'తో క్రీడోత్సాహం ఉప్పొంగుతోందన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజుల పాటు ఊరూరా నిర్విరామంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలి దశలో జనవరి 9వ తేదీ నాటికి గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో పోటీలను పూర్తి చేసి, జనవరి 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, జనవరి 24 నుంచి 30 వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఉరుకుల పరుగుల దైనందిన జీవితంలో దేహ దారుఢ్యం, శారీరక వ్యాయామంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ క్రీడాకారులకు అవసరమైన స్పోర్ట్స్ కిట్లను ప్రతి సచివాలయానికి సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రొఫెషనల్ టోర్నీ తరహాలో మండల స్థాయిలో టీ షర్టులు, టోపీలతో కూడిన కిట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, వివిధ శాఖ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రీడాపోటీలు

అనుమసముద్రంపేట: మండలంలోని సచివాలయాల పరిధిలో మంగళవారం అట్టహాసంగా ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించారు. ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు సంధాని బాషా, రాజవోలు సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు షబ్బీర్, ఏపీఓ నారాయణరావు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రావీణ్యం చూపండి

ఆత్మకూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం చూపి ఉజ్వల భవిష్యత్ ఏర్పాటు చేసుకోవాలని ఆత్మకూరు ఆర్డీఓ కె.మధులత అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్‌ఆర్‌జేడీ కళాశాల మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలను ఆమె బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బల్లి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, కౌన్సిలర్లు రమాదేవి, కామాక్షయ్యనాయుడు, మహబూబ్‌బాషా, నౌషాద్‌బేగం, పీడీ సిరి మామిళ్ల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ముజీబ్, సయ్యద్ జమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా ప్రారంభం

మర్రిపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీడీఓ నాగమణి, ఆడుదాం ఆంధ్రా స్పెషల్ ఆఫీసర్ శంకర్ నారాయణ క్రీడాపోటీలను ప్రారంభించారు. తొలి రోజు కళాశాల ప్రాంగణంలో క్రీడాకారులతో కలిసి అధికారులు, నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, బూత్ కమిటీ కన్వీనర్ రేవూరు వేణుగోపాల్ రెడ్డి ఆటలు ఆడారు. బూదవాడ సచివాలయం పరిధిలో స్థానిక నేత దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఫొటోతో కూడిన టీషర్ట్‌లను క్రీడాకారులుకు అందజేశారు. స్థానిక నేత ప్రతాప్‌రెడ్డి క్రీడలను ప్రారంభించారు. నందవరంలో ఎంఈఓ ధనలక్ష్మి, నాయకులు గాలిబోయిన రామ్మోహన్ క్రీడలను ప్రారంభించారు. తిక్కవరంలో ఈఓపీఆర్‌డీ మస్తాన్‌ఖాన్, నాయకులు చంద్రా నారాయణస్వామి, పల్లవోలు సుధాకర్ తదితరులు పోటీలను ప్రారంభించారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

సంగం: మండలంలోని పలు క్రీడా మైదానాల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కొరిమెర్లలో స్పెషలాఫీసర్ మహేశ్వరుడు, తహసీల్దారు నాగరాజు, వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి క్రీడాపోటీలను ప్రారంభించారు. తరుణవాయిలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు తుంగా ఇందూదర్‌రెడ్డి, అన్నారెడ్డిపాళెంలో ఎంపీడీఓ గోపి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, మల్లికార్జున, ఎంఈఓలు జానకిరాం, మల్లయ్య, హెడ్మాస్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడా ఆణిముత్యాలను వెలికితీత

కావలి: గ్రామీణ ప్రాంత క్రీడా ఆణిముత్యాలను వెలికితీసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంతటి మహా క్రీడాయజ్ఞాన్ని తలపెట్టారని దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు అన్నారు. మంగళవారం దగదర్తిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించారు. క్రీడా చరిత్రలో అతిపెద్ద మైలురాయి అని, ఒకే ఈవెంట్‌లో లక్షల మంది క్రీడాకారులు పోటీపడటం ఎప్పుడూ జరగలేదన్నారు. క్రీడలతో వ్యాయామం లభిస్తుందని, అనారోగ్య సమస్యలు దూరమైపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

చేజర్ల: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. చేజర్ల జెడ్పీ హైస్కూల్లో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పి బాలంగాదర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు అంద్రా వెంకటరెడ్డి, చేజర్ల ఉప సర్పంచ్ ఉడతా పుల్లయ్య యాదవ్, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కమిటీ కార్యదర్శి ఏ పెంచలయ్య, నాయకులు ఆనందర్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మండల స్పోర్ట్స్ కో- ఆర్డినేటర్ మల్లికార్జున, ఉపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్‌కే 'ఆడుదాం ఆంధ్రా'

బిట్రగుంట: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ఉజ్వల భవిష్యత్‌ను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు అన్నారు. బోగోలులోని రైల్వే మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో బోగోలు సర్పంచ్ పందిపాటి అనిత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, తహసీల్దార్ హేమంత్, ఇన్‌చార్జి ఎంపీడీఓ గోవిందరావు, ఎంఈఓ నర్సింహారావు, సీనియర్ నాయకులు తూపిలి పెంచలయ్య, మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, నాయకులు పత్రి అంకులయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఆడుదాం ఆంధ్రా

అల్లూరు: మండలంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం వేడుకగా నిర్వహించారు. అల్లూరు రామకృష్ణా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, స్పెషల్ ఆఫీసర్ మృదుల, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ జ్యోతి, కమిషనర్ ఫణికుమార్, అల్లూరు రూరల్ అధ్యక్షుడు బీద రమేష్, వైస్ ఏఎంసీ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సురేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువతను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా

సోమశిల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏపీ క్రీడా సంఘం డైరెక్టర్ కాలువ నరసింహులు అన్నారు. మండలంలో మంగళవారం క్రీడా పోటీలు ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడాపోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏ మధుసూదన్‌రావు, నోడల్ అధికారులు ఎం.బాలకృష్ణారెడ్డి, కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

సీతారామపురం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారికి గుర్తింపు తెచ్చేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి అన్నారు. మండలంలోని బసినేనిపల్లి, అయ్యవారిపల్లి, సీతారామపురం బిట్-1 సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, ఎంపీటీసీ పీసీ అల్లూరురాజు, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, ఈఓపీఆర్డీ భార్గవి, సర్పంచ్‌లు పల్లె విజయమ్మ, చింతనబోయిన దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక సామర్థ్యం

కొండాపురం: క్రీడలతో మానసిక సామర్థ్యం పెంపొందుతుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమిలి రవీంద్ర అన్నారు. మంగళవారం మండలంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జెడ్పీ, ఆదర్శ పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మయ్య, నాయకులు దార్ల గోపి, పబ్బరాజు కమలాకర్, ఎంఈఓ కె.రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకే..

వరికుంటపాడు: గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తుందని కావలి డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారి, ఆడుదాం ఆంధ్రా క్రీడల మండల ప్రత్యేక అధికారి కె.తిరుపాల్‌రెడ్డి, ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి అన్నారు. మంగళవారం వరికుంటపాడులో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్, నాయకులు ఎం.తిరుపతినాయుడు, ఎం.శ్రీనివాసులు, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వింజమూరు (ఉదయగిరి): క్రీడల ద్వారా శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం ఉపకరిస్తుందని, ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో వ్యాయామంపై శ్రద్ధ వహించాలని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. వింజమూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చురుకైన క్రీడాకారులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. నియోజకవర్గంలో క్రీడాకారులను మరింత ప్రోత్సహించే నిమిత్తం తనవంతుగా ప్రతి మండలానికి రూ.77 వేల నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలానికి ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు ఆర్థిక సాయం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మేకపాటి అభినవ్ రెడ్డి, జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు విజయ్‌రెడ్డి, సర్పంచ్ సుజన, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకయ్య, ఎంపీడీఓ రాజేష్, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు పల్లాల కొండారెడ్డి, మద్దూరు బాబు, రాజేష్, మిడదాల రాజారెడ్డి, పీడీలు ప్రభాకర్ రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, వెలుగు ఏరియా కో–ఆర్డినేటర్ శేషారెడ్డి, ఆనంగి శ్రీనివాసులు, పల్లాల ప్రసాద్, డి.విజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడా ప్రతిభ వెలికితీత

దుత్తలూరు: గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిలోని ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుత్తలూరు ఏపీ మోడల్ పాఠశాల క్రీడా మైదానంలో ఆయన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభించారు. క్రికెట్ ఆడారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని మంచి ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు దుత్తలూరు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు తన సొంత నిధులతో నగదు బహుమతులు అందజేస్తానన్నారు. క్రికెట్‌లో ప్రథమ బహుమతి కింద రూ.12,116, ద్వితీయ బహుమతి కింద రూ.10,116, కబడ్డీకి రూ.10,116, రూ.7116, వాలీబాల్‌కు రూ.10,116, రూ.7116, ఖోఖోకు రూ.7,116, రూ.5, 116, షటిల్‌కు రూ.5116, రూ.3116 వంతున నియోజకవర్గంలోని 8 మండలాలకు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మేకపాటి అభినవ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, మండల ప్రత్యేకాధికారి పెంచలయ్య, ఎంపీడీఓ సాయిప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్, జేసీఎస్ మండల కన్వీనరు అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ డైరెక్టర్ దేవరపాటి సురేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు బంకా ప్రసాద్, బంకా వెంగళరెడ్డి, మాలతి మాధవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు దొంతిరెడ్డి నరసింహారెడ్డి, ఎంఈఓ వెంగయ్య, పంచాయతీ కార్యదర్శి నజీముల్లా తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం

ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వెంగళరావునగర్ సచివాలయ పరిధిలోని గండిపాళెం గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గానుగపెంట ఓబుల్‌రెడ్డి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. క్రీడల పోటీలకు అవసరమైన ఏర్పాట్లు, భోజన సౌకర్యాలను వైస్ ఎంపీపీ గుంటపల్లి మాలకొండయ్య చౌదరి కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జి.కల్పన, ఎం.తిరుపతయ్య, తహసీల్దార్ ఎస్.శ్రీనివాసులురెడ్డి, ఎంఈఓ టి.శ్రీనివాసులు, ఎంపీడీఓ డీ ఈశ్వరమ్మ, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ పుష్పరాజ్, నాయకులు ఎం.లక్ష్మయ్య, ఏ వెంకటేశ్వర్లు, కరీం, మహ్మద్ ఖాజా, ఇ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్‌పేట: మాట్లాడుతున్న ఎంపీపీ, ఎంపీడీఓ తదితరులు



ఆత్మకూరు: ఆడుదాం ఆంధ్రాలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఆర్డీఓ మధులత



మర్రిపాడు: ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం



సంగం : తరుణవాయిలో క్రికెట్ ఆడుతున్న మాజీ జెడ్పీటీసీ తుంగా ఇందూదర్ రెడ్డి



దగదర్తిలో క్రికెట్ ఆడుతున్న ఎంపీపీ ప్రసాద్ నాయుడు



చేజర్ల: ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు



బిట్రగుంట: క్రీడాపోటీల్లో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు



వరికుంటపాడు! క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ



గండిపాళెంలో క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

రాష్ట్రస్థాయిలో క్రీడల్లో సత్తాచాటాలి

కలిగిరి: ఉదయగిరి క్రీడాకారులు 'ఆడుదాం ఆంధ్రా' రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి సత్తా చాటాలని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. కలిగిరిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. రాజారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఆణిముత్యాలాంటి క్రీడాకారులను వెలికితీసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ధృడత్వం పెరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 8 మండలాల పరిధిలో మండల స్థాయిలో క్రీడాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు సొంత నిధులతో ప్రత్యేక నగదు ప్రోత్సాహాలు, క్రీడాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. మన నియోజకవర్గ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించి తగిన గుర్తింపు తీసుకురావాలన్నారు. సమన్వయకర్త మేకపాటి, యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి చెరొక జట్టులో ఉండి కొంత సేపు కబడ్డీ ఆడడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ సుబ్బారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ములకా శ్రీనివాసులురెడ్డి, బొర్రా మస్తాన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంఈఓ సురేష్, ఈఓపీఆర్డీ వెలుగోటి మధు, సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలిగిరి: కబడ్డీ ఆడుతున్న సమన్వయకర్త మేకపాటి, యువనేత అభినవ్‌రెడ్డి



కొండాపురం: క్రీడలు ప్రారంభిస్తున్న నాయకులు



సీతారామపురం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో మాట్లాడుతున్న పద్మావతి



సోమశిల: క్రీడలను ప్రారంభిస్తున్న కాలువ నరసింహులు



అల్లూరు: క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు



జలదంకి: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు

పశుసంవర్ధక శాఖ జిల్లా బృందం పర్యటన

దుత్తలూరు: మండలంలోని జంగాపల్లిలో పశువుల మరణాలు, అనారోగ్య సమస్యలను పరిశీలించేందుకు మంగళవారం పశుసంవర్ధక శాఖ జిల్లా బృందం జంగాలపల్లిలో పర్యటించింది. పశువుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. గ్రామంలోని అనారోగ్య పశువులకు వ్యాధి టీకాలు పూర్తిగా వేసినట్లు ఏడీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎక్కడైనా మిగిలి ఉన్న పశువులకు కూడా రైతులు తప్పని సరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ చైతన్యకిషోర్, ఉదయగిరి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ శశిధర్, నందిపాడు ఇన్‌చార్జ్ పశు వైద్యాధికారి ఎస్‌వీ రాఘవేంద్ర, పశు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



పశువుల నుంచి రక్తనమూనాలు సేకరిస్తున్న దృశ్యం

ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం

• ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: బోగోలు మండలంలో నాట్లు వేసిన ప్రతి ఎకరాకు సాగునీరందించేందుకు చర్యలు చేపట్టినట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. సాగునీటి పంపిణీపై సోమశిల అధికారుల, ఆయకట్టు రైతులతో బోగోలు పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో నీటి అవసరం ఎంత ఉందో అధికారులు, రైతులతో చర్చించారు. నాట్లు వేసిన ప్రతి ఎకరాకు సాగు నీరందించి పంటలు పండేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. సాగునీటి కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సమావేశానికి సోమశిల ఈఈ గైర్హాజరు కావడంతో ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ఈఈ తీరుపై ఎస్‌ఈకి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు.

వారం రోజుల్లో కాలువల్లో పూడికతీత

సాగునీటి సరఫరాలో కీలకమైన పంట కాలువల్లో పలు చోట్ల పూడిక పేరుకుపోయినట్లు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పూడిక కారణంగా నీటి పారుదలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వారం రోజుల్లోగా పూడిక తీయించేలా ఏర్పాట్లు చేయనున్నట్లు రైతులకు హామీ ఇచ్చారు. శాఖాపరంగా పూడికతీతలో జాప్యం ఎదురైతే సొంత నిధులతో అయినా పూడిక తీయిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వీరరఘు, నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మాధవ రెడ్డి, నాయకులు ఉప్పాల మాచర్ల, బండ్ల సురేష్, పాపాన మల్లారెడ్డి, ఓబుల్ రెడ్డి, పాశం రవీంద్రబాబు, అమిరిశెట్టి వెంకయ్య, కర్తం సురేందర్ రెడ్డి, ఓట్లూరు మాల్యాద్రి, పత్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య, మేకల శ్రీనివాసులు, నాయబ్ రసూల్, సుందర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి